# శకున ప్రకరణము

## స్వప్న ఫలితములు

పగటి నిద్రలో, వాతప్రకోపములలో వచ్చే కలలు నిష్ప్రయోజనాలు. రాత్రి 1 ఝాములో వచ్చే కలలకు... ఒక సంవత్సరంలోగా ఫలితం ఉంటుంది. అలాగే 2వ ఝాము అయిన... 3 నెలలోపున, 3వ ఝాము అయిన... నెలలోపు, అరుణోదయ సమయంలోనైతే... 10 రోజుల్లో, వేకువ వేళలోనైతే... అదే రోజు స్వప్న ఫలితాలు ఉంటాయి. దుస్వప్నాలు వచ్చినట్లయితే... నిద్ర కొనసాగించరాదు. అలాగే... కాళ్ళు చేతులు కడుక్కొని పరమేశ్వరున్ని ధ్యానించాలి.

**సుస్వప్నాలు:** మేడలు, పర్వతాలు, పుష్ప వృక్షాలు, రథాలు, గజములు, హయములు... వీటిని ఎక్కినట్లు, ఆందోళికము చూసినట్లు ప్రభువుతో మాట్లాడినట్లు, సూర్యచంద్రులను చూసినట్లు, ఆమేధ్యంలో పడినట్లు, తెల్ల వస్తువులు చూసినట్లు, దేవతా స్త్రీలతో సంభోగించినట్లు, తనకు కళ్యాణం అయినట్లు, పసుపు కుంకుమ అలంకారాలు ధరించినట్లు, తాను మృతి చెందినట్లు, వేదాధ్యయనం చేసినట్లు, గంగాస్నానం ఆచరించినట్లు, దేవతలు, గోవులు, రక్తము చూసినట్లు, పరుల గృహం కాలిపోయినట్టు, నరమాంసం భుజించినట్లు, క్షరపారనం చేసినట్లు, తానేడ్చినట్లు, సురాపానం చేసినట్లు... కలలు వచ్చినట్లయితే వాటిని సుస్వప్నాలు అంటారు. ఇవి ద్రవ్యలాభం, శుభాలను కలుగజేస్తాయి.

**దుస్వప్నాలు:** సర్పము, నక్క, పంది, గాడిద మొదలైన క్రూరజంతువులు... నువ్వులు, నూనె, ఆముదం, ఎముక, ప్రత్తి, నిప్పు, ఇనుము, మురికినీళ్ళు పడిన ఇల్లు, వీటిని చూసినట్లు... సముద్రంనందు ఉండడం, బురదలో మునుగుట, ఖైదు అగుట, రైలు నుండి పడుట, తుపాకీ దెబ్బ తగులుట, మృతవార్త వినుట, క్షుర కర్మ చేసికొనుట, విధవ, వైద్యుని చూచుట, మృగంతో రమించుట, పక్వమాంస భోజనం... ఇటువంటివి కలలో వచ్చినప్పుడు వాటిని దుస్వప్నాలు అంటారు. వీటివల్ల ధనహాని, దరిద్రము, రోగము, ఆపదలు మొదలైనవి వస్తాయి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు** : ..............................

**పుట్టిన తేదీ** : ..............................

**పుట్టిన సమయం** : ......................

**పుట్టిన వూరు (మండలం)** : .............

**ప్రశ్న** : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,*
*ఫ్యాక్స్: 040 2360 0024*
sunday@suryaa.com

## బల్లిపాటు ఫలితాలు

శిరస్సు - కలహం, ముఖం - బంధుత్వం, కనుబొమ్మల నడుమ - రాజానుగ్రహం, పై పెదవి - ధనవ్యయం, క్రింది పెదవి - ధనలాభం, ముక్కు చివర - రోగము, కుడిచెవి - దీర్ఘాయువు, ఎడమ చెవి - వర్తక లాభం, నేత్రములు - ఖైదు, గడ్డము - రాజదండన, నోరు - భయం, కంఠము - శత్రుహాని, కుడి భుజం - ఆరోగ్యం, ఎడమ భుజం - స్త్రీ సంగమం, కుడి ముంజేయి - కీర్తి, ఎడమ ముంజేయి - రోగం, స్తనయుగ్మము - ధాన్యలాభం, రొమ్ము లేదా నాభి - ధనలాభం, గోళ్ళు - ధనవ్యయం, లింగము - దారిద్ర్యము, జుట్టుకొన - మృత్యువు. ఇలా ఆయా ప్రదేశాల్లో బల్లి పడుట వలన వచ్చే ఫలితాలు. ఈ ప్రదేశాలలో తొండ పాకితే కూడా ఇవే ఫలితాలు ఉంటాయి.

## అవయవాలు అదరడం

కుడిపక్క అవయవాలు అదిరినట్లయితే మేలు జరుగుతుంది. అదే ఎడమ పక్కన అయితే మధ్యస్థ ఫలము. నడి నెత్తి - మృష్టాన్నం, నొసలు - మేలు, కుడి చెంప - రాజభయం, ఎడమచేయి - ఉద్యోగం, స్త్రీలకు కుడి కన్ను - కీడు, ఎడమ కన్ను - మేలు, రెండు కళ్ళు అదితే కూడా మేలు జరుగుతుంది. ముక్కు - రోగం, పై పెదవి - కలహం, కింది పెదవి - భోజన సౌఖ్యం, గడ్డము - లాభం, కుడి చెక్కిలి ధనం, ఎడమ చెక్కిలి - దొంగల భయం, కుడి భుజం - సంభోగం, ఎడమ భుజం - కీడు, రొమ్ము - ధనం, చేతులు - వాహన లాభం, అరచేయి - సంతానం, కుడి తొడ - రాజ విజయం, మోకాళ్ళు - ధాన్యలాభం, అరికాళ్ళు - సౌఖ్యం, ప్రక్క - ఆభరణ ప్రాప్తి.

**శకునాలు:** నల్లమచ్చల పిచ్చుక, కుక్క, కాకి, గువ్వ, ఆడ నక్క (సాధ్యపడినపుడు వీటికి ఆహారం పెట్టాలి. వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ కొట్టరాదు)

## కార్యసిద్ధి సూచనలు

1. ఏ పని మీదైనా బయలుదేరినప్పుడు కనిపించే పక్షులు, జంతువులు తన ఎడమ నుండి కుడివైపుకు వెళ్లడం.
2. ఏ జంతువైనా ఆహారం (గడ్డి, గింజలు వగైరా) తింటూ ఎదురైతే కారసిద్ధి.
3. పెరుగు, నెయ్యి, పచ్చగడ్డి, అక్షతలు, నిండు కుండ, పండ్ల బుట్ట, గంధం, అద్దము, మాంసము, చేపలు, ఆవుపేడ, తేనె, వీణ, పూలు, గొడుగు, కొత్త బట్టలు, ఏనుగు, గొఱ్ఱె, పట్టు బట్టలు, ధాన్యము, కూరగాయలు వంటివి కనిపించడం గానీ వాటి పేర్లు వినిపించడం గానీ జరగడం మంచిది.
4. మద్దెల, డోలు, భేరి, సంగీతం, వేదధ్వని చెవులకు ఇంపుగా వనిపించుట.
5. ఎడమవైపు నుండి ఏడుపు వినిపించుట.
6. వెనుక నుండి వెళ్ళు అనుమాట, ముందు నుండి రా అనుమాట.
7. పసిపిల్లలు తుమ్ముట.
8. ఎడమ కంటికి ఎదురుగా తుమ్ముట.

## కార్యభంగ సూచనలు

1. జంతువులు కుడివైపు నుండి ఎడమవైపునకు పోవుట.
2. బొగ్గులు, బూడిద, కట్టెలు, మినుప సున్ని, దూది, తవుడు, ఊక, త్రుప్పు పట్టిన వస్తువులు, కంకర రాళ్ళు, నూనె, ఉప్పు, ఎండు గడ్డి, సంకెళ్ళు.
3. కాలు జారుట, మోకాలు మడత పడుట, ఏదో తగులబోయి వెనుకకు జరుగుట, దేహం పై బట్టలు జారుట.
4. పిల్లలు పోట్లాడుకొనుచూ కనిపించుట, వారి పోట్లాట సవ్వడి వినిపించుట.
5. దిగంబరులు, అవయవ లోపం ఉన్నవారు, రజస్వల, గర్భవతి, రోగి, పిచ్చివాళ్ళు, జుట్టు విరబోసుకున్నవారు, ఏడ్చుచున్నవారు.
6. వెనుక నుండి రా అనుట, ముందు నుండి పో అనుమాట వినిపించుట.
7. తుమ్ము వినిపించుట (జంతువుల తుమ్ము ప్రాణ ప్రమాదం).
8. కుడి కంటికి ఎదురుగా తుమ్ముట.
9. కుడిచెవి ప్రక్కన తుమ్ముట, వరుస తుమ్ములు, కఫంతోడి తుమ్ములు ఫలితాల నీయవు.

